# ఆంధ్ర సచిత్ర వారపత్రిక

15-9-'89

రు. 4-00



- కథలకాణాచి
- ద్రౌపది సీరియల్...
  వ్యాసరచన పోటీ

82 సం॥లుగా విజయవంతంగా వెలువడుతున్న ఏకైక తెలుగుపత్రిక!

# విద్యార్థులలో అశాంతి ఎందుకు?

## విద్యావ్యవస్థలో అవకతవకలు

ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థికి తన లక్ష్యానికి తగిన విద్యావకాశాలు లభించకపోవటం అశాంతికి ప్రధాన కారణంగా పేర్కొనవచ్చు. ఎంట్రెన్సుల పేరుతో ప్రశ్నాపత్రాలను అక్రమంగా ఆర్జించి ఆయా కోచింగ్ సెంటర్లు అధిక మొత్తాలను డబ్బున్న విద్యార్థుల దగ్గరి నుండి వసూలు చేసి పరీక్షల్లో వారికి తోడ్పడటంతో కష్టపడి చదివిన విద్యార్థికి ఆత్మస్థైర్యం నశించి అశాంతిచోటు



చేసుకొంటోంది. ఇలాంటి అవకతవకలను అరికట్టి విద్యావ్యవస్థను సరిదిద్దిన నాడే విద్యార్థుల్లో అశాంతి రూపుమాసిపోగలదు.

-ఎ. శ్రీధరాచార్యజోషి
(అయిజ)

## సీటు రాకపోవటం....

ప్రభుత్వ కళాశాలల్లో తాము కోరుకున్న కోర్సులో సీటు లభించకపోవటం విద్యార్థులలో అశాంతికి ఒక కారణంగా చెప్పచ్చు. అందుకై ప్రభుత్వం విద్యార్థులు కోరుకున్న కోర్సులలో అవకాశాలు కల్పించినట్లయితే యువతరం విజ్ఞానవంతులు కాగలరు.

ఈనాడు స్వార్థ రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాలకోసం విద్యార్థులను వినియోగించుకుంటూ వారిలో అశాంతికి కారణమవుతున్నారు. విద్యార్థులపై రాజకీయాల ప్రభావం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసి వుంది. వీటన్నిటికి దూరంగా వుంటూ యువతరం కలసి కట్టుగా వుంటే విజ్ఞానాభివృద్ధి సాధ్యమై అశాంతి దూరం కాగలదు.

-ప్రతాప వెంకట సుబ్బారాయుడు
(హైదరాబాద్)

## లంచం అవినీతి

జోడుగుర్రాల మీద స్వారీ చేయడం ఎంత కష్టమో ...లంచం-అవినీతి పెరిగిపోయిన ఈ రోజుల్లో విద్యార్థులు డొనేషన్లు కట్టడం కూడా అంత కష్టమే! విద్యార్థులు ఎంత కష్టపడిచదివినా ఆ చదువుకు తగినంతగా ప్రభుత్వం నుంచి గుర్తింపు రాకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రమైన అశాంతికి లోనవుతున్నారనటంలో సందేహం లేదు.

-సి హెచ్. నాగేశ్వరరావు
(సికింద్రాబాద్)

## ముఠారాజకీయాలు



ఈనాటి విద్యారంగంలో చోటుచేసుకున్న కులతత్వాలు, ముఠారాజకీయాలు విద్యార్థుల్లో అశాంతికి ఒక కారణంకాగా, క్వశ్చన్ పేపర్ అవుట్ అయిందన్న మిషతో పరీక్షల్ని రద్దుచేసి తెలివైన విద్యార్థుల జీవితాల్తో చెలగాటమాడటం మరో కారణంగా చెప్పుకోవచ్చు.

చదువు మనిషిని ముందుకు నడిపించాలేగాని ఆ చదువు విద్యార్థులపాలిట శాపంగా పరిణమించి వారి భవిష్యత్తును నాశనంచేయకూడదు.

విద్యావ్యవస్థ పటిష్ఠవంతమైననాడే విద్యార్థుల్లో అశాంతి దూరమవుతుంది.

-టి.యన్. కృష్ణమోహన్ (అనకాపల్లి)

## మంచిముసుగు

అంది వచ్చేస్తూ హోయిగా. "పాండురంగం గారికి శుభలేఖ యివ్వడానికి వచ్చాను. అలాగే రాణిగారిని ఓసారి చూచి వెళ్దామని యిలా వస్తే...." నా మాటని మధ్యలోనే అడ్డుకుని, "థాంక్యూ వెరీమచ్!" అనేసి, నావైపు ఓ చిలిపి చూపు విసిరేసి, లోపలికి వెళ్ళిపోయింది ప్రభ. ఈ నాల్రోజులూ యిక మాట్లాడుకునే అవకాశం లేదని తెలుసుకుని... అత్తకి చెప్పి, యింటికి బయలుదేరాను.

మేడమెట్లు మెల్లగా దిగుతున్న నాకు పాండురంగం, అతని భార్య రుక్మిణి మాటలు వినిపించాయి.

'ఏమండీ! మీరు తప్పకుండా నాతో రావాలి.'

"రానని ఎన్నిసార్లు చెప్పాలి నీకు? ఆ....."

"అది కాదండీ! చిల్డ్రన్స్ పేరెంట్సు... ముఖ్యంగా ఫాదర్ వచ్చి సంతకం చేయాలిట... అందుకు మీరు..."

'రామా....రామా...రామా. అయినా పిల్లాడితల్లివి నువ్వున్నావుగా! ఆ సంతకమేదో నువ్వే చేసేయ్!'

"అలా ఒప్పకోరుట.... పిల్లాడి తండ్రి సంతకం చేయాలన్నారు. పైగా ఆరోజు అందరు పిల్లల తల్లిదండ్రులూ వస్తారు ప్లీజ్! నా మాట విని ఈ ఒక్కసారి పిల్లాడి స్కూలుకి రండీ..." ఆమె గొంతులో అభ్యర్థన దీనంగా భర్తని యాచిస్తోంది.

"పళ్లు రాలగొడతా! అట్టేవాగక పిల్లాడితో స్కూలుకి నువ్వే వెళ్లు. పరీక్షరాయించి, ఆ సంతకమేదో నువ్వే పెట్టేసెయ్. వేలెడు వెధవ...వాడి యూ.కె.జి. ఎంట్రన్స్ పరీక్షకు నేను రావడం అసంభవం. నా ఫ్రెండ్సు అంతా కలిసి అదే రోజున పిక్నిక్ వెళ్లాలని నెలరోజుల క్రితం నిర్ణయించుకోవడమైంది. ఇప్పుడా వెధవ కోసం నా ఫ్రెండ్సుతో నేను పిక్నిక్ ప్రోగ్రాం మానుకోవాలా?"

"అది కాదండీ...! మనకు ఉన్నది ఒకే ఒక మగపిల్లాడు. ఇప్పుడా స్కూల్లో చేర్పిస్తే మళ్లీ పది సంవత్సరాల వరకు స్కూలు మార్చే ప్రసక్తి వుండదు.... అదీ గాక..."

"నోర్మూయ్! నాకు రావడానికి కుదరదని ఒకసారి చెప్తే అర్థం చేసుకోవేం?!" పాండురంగం మూర్ఖపువాదన. భార్య, బిడ్డలకు అతను యిచ్చే విలువ ఎలా వుంటుందో విన్న నేను, మరి వినిభరించే మంచితనం...సహనం లేక ముందుకు సాగిపోయాను. అతని అదర్శాల అడుగున, కథనంలా మిగిలిపోయిన అతని కుటుంబసభ్యుల దీనమొహాలు అముద్రిత కథల్లా కదలాడసాగాయి నా కనుల ముందు.

●

# మీరు నమ్మే ఫారెక్స్
# ఇప్పుడు రుచిలో సర్వోత్తమం!

P. V. SUBBARAYUDU,
H. NO. 8-78, GAUTHAM NAGAR,
P. O. BOWINPALLY,
SECUNDERABAD - (A. P.)

నాలుగు నెలలు నిండిన తర్వాత, మీ పాపాయికి
క్రొత్త రుచికరమైన ఫారెక్స్‌ను పరిచయం చేయండి.
ఒక చిన్న చెంచాడు ఫారెక్స్‌ను 3-4 చిన్న చెంచాల
వెచ్చటి నీటితో కలిపి ఇవ్వడం ప్రారంభించండి.
ఫారెక్స్ మరింత రుచికరమైనది.
మునుపటికంటే మరింత ఎక్కువ పుష్టికరమైనది.




- ఎక్కువ రుచికరం
- ఎక్కువ పుష్టికరం

**ఫారెక్స్®-పెరుగుదల కోసం రుచికరమైన విధానం.**

GX/65/244 TEL